# విద్యుదాఘాతానికి రెండు ఇళ్లు దగ్ధం

**గుడ్లవల్లేరు, మార్చి 5:** కౌతవరం గ్రామంలో నాగేంద్రంకు చెందిన రెండు నిట్టాడుల ఇళ్లు ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదానికి గురైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించిందని బాధితుడు నాగేంద్రం తెలిపారు. కాగా గుడివాడ అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికే ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.

# ముమ్మరంగా మినుము తీత

**గుడ్లవల్లేరు, మార్చి 6:** మినుము పైరు తీతలు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలో ఈ ఏడాది మినుము 9,670 హెక్టార్లలో వేశారు. దాదాపుగా ఇప్పటికే 70శాతం వరకు మినపకాడ లాగి పోగులు పెట్టడం, తీత పూర్తయిన వాటిలో 50శాతం కుప్పలు కూడా వేశారు. అయితే ఇప్పటి వరకు తీత తీసిన దాని ప్రకారం దిగుబడులు గత ఏడాది కంటే తక్కువనే చెప్పాలి. సాలీనా 5బస్తాల దిగుబడి కనబడుతోంది. ఈ ఏడాది మినప పైరుకు చాలా గ్రామాల్లో కాండం గజ్జ తెగులు ఆశించడం వల్ల రైతులు పంటను కోల్పోయారు. వడ్లమన్నాడు, గాదేపూడి, ఉలవలపూడి తదితర గ్రామాల్లో చౌడు భూములు ఉన్న గ్రామాల్లో చేలల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించింది. ఖర్చులు పెరిగి చీడపీడలను ఎదుర్కొంటూ రైతు కష్టంతో పంట దాదాపుగా సిద్ధమైంది. ఇక ప్రభుత్వం గిట్టుబాటు ధరను రైతుకు ఆశాజనకంగా ప్రకటించి మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు రైతాంగం కోరుతున్నారు. దిగుబడులు తగ్గి, ఖర్చు అధికమైన నేపథ్యంలో కనీస మద్దతు ధర రూ.9వేల నుంచి రూ.10వేలకు పైగా ఉంటే కాని రైతుకు మేలు జరగలేదని రైతులు అభిప్రాయ పడుతున్నారు.




కౌతవరంలో మినుము తీత తీస్తున్న కూలీలు, కాడలాగి పోగులు పెట్టిన మినుము పైరు

రైతుల ప్రభుత్వంగా చెప్పుకునే చంద్రన్న ప్రభుత్వం న్యాయమైన మద్దతు ధరకై రైతాంగం ఆశగా ఎదురు చూస్తున్నారు.

# అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న టీడీపీ, లయన్స్ ప్రతినిధులు

**గుడ్లవల్లేరు, మార్చి 6:** కౌతవరంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడు నాగేంద్రం కుటుంబ సభ్యులకు టీడీపీ, మండల, లయన్స్‌క్లబ్‌లచే రూ.10వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఇన్‌చార్జ్ ఎ.రామ్మోహనరావు, లయన్స్‌జిల్లా ఉపగవర్నర్ వైవీసీ ప్రసాద్, జిల్లా లయన్స్ మెంటార్ కొసరాజు వెంకటాద్రిచౌదరి, జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు వివికెబి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి





పదో తరగతి పరీక్షా కేంద్రం, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు(ఫైల్‌ఫోటో)

**గుడ్లవల్లేరు, మార్చి 14:** పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంఈవో భవిరి శంకర్‌నాథ్ బుధవారం తెలిపారు. గురువారం నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయని, మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈవో తెలిపారు. కౌతవరం జడ్పీ హైస్కూల్, అంగలూరు బాలుర జడ్పీ హైస్కూల్, గుడ్లవల్లేరు ఎస్‌వీఆర్‌ఎం హైస్కూల్, ప్రభుత్వ హైస్కూల్ డోకిపర్రులు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో కౌతవరం పరీక్షా కేంద్రంలో 156మంది, డోకిపర్రు కేంద్రంలో 59మంది, గుడ్లవల్లేరు కేంద్రంలో 206మంది, అంగలూరు కేంద్రంలో 80మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కాగా జడ్పీ హైస్కూల్ పెంజండ్ర పదో తరగతి విద్యార్థులు పామర్రు మండలం అడ్డాడ జడ్పీ హైస్కూల్‌లో 9మంది విద్యార్థులు పరీక్షలకు హారవుతారన్నారు. అలాగే పసుమర్రు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 10మంది డోకిపర్రు పరీక్షా కేంద్రంలో పరీక్షలకు హాజరవుతారన్నారు. మొత్తం 500మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్టు వివరించారు. పరీక్ష కేంద్రాల్లోని ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు.



కౌతవరంలో...

## పైనాపిల్ కనువిందు

కౌతవరం ప్రేమ్‌సాయి పెరట్లో ఈప్రాంతంలో అరుదుగా కాసే పైనాపిల్ విరగబూశాయి. గులాబీ రంగుతో చెట్టు పొద నుంచి కాయలు చూడటానికి ఆకర్షణీయంగా కన్పిస్తూ కనువిందు చేస్తున్నాయి. అరుదైన పంటను పరిసర ప్రాంతాల వాసులు విశేషంగా తిలకిస్తున్నారు. : **గుడ్లవల్లేరు**

# ఇంకా సగమే..!

ఏళ్ల తరబడి సాగుతున్న కాలువల పనులు

ప్రభుత్వాలు మారుతున్నా కొలిక్కిరాని వైనం

ఏటా 20 టీఎంసీల నీరు వృథా

డెల్టా ఆధునికీకరణ పనుల్లో జాప్యం ఫలితం



గుడ్లవల్లేరు మండలం కౌతవరం వద్ద బంటుమిల్లి కాలువలో అరకొర పనులు

వివరాలు..19లో

## గుడివాడ బార్ అసోసియేషన్ లేడీస్ రిప్రజంటేటివ్‌గా 'కాసాని'

**గుడ్లవల్లేరు, మార్చి 29 :** గుడివాడ బార్ అసోసియేషన్ లేడీస్ రిప్రజంటేటివ్‌గా కాసాని సీతామహాలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గుడ్లవల్లేరు మండలం కవుతరం ఫస్ట్ వార్డుకు చెందిన సీతామహాలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికకావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా టిడిపీ ఆవిర్భావ దినోత్సవం

**గుడ్లవల్లేరు, మార్చి 29 :** పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దేశం నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి అన్నారు. గురువారం గుడ్లవల్లేరు, కవుతరం, డోకిపర్రు గ్రామాలలో టీడీపీ వ్యవస్థాపక దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మూడు గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కొనరాజు వెంకటాద్రి చౌదరి, మండల పార్టీ ఇన్‌చార్జి రామ్మోహనరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జంగం మోహనరావు, జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ సుబ్బారావు, మలిపెద్ది సుబ్రహ్మణ్యం, పొట్లూరి రవికుమార్, అట్లూరి శ్రీరామచంద్రప్రసాద్, తోట మల్లికార్జునరావు, సత్తార్, నాంజి, నరసింహారావు, నాని, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాములు, మండల తెలుగుయువత అధ్యక్షుడు నాగూర్ పాల్గొన్నారు.